నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 12 నవంబర్ 2024 5 పేజీలు





# కళ్యాణ వైభోగమే..

- వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహుని కళ్యాణం
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం



**సూర్య,భీమ్‌గల్**

కలియుగ దైవమైన శ్రీ లక్ష్మీ నరసింహుని కళ్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని ప్రసిద్ధి చెందిన నింబాచల క్షేత్రం పై శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా దేవ దేవుని కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. అఖిలాండ కోటి బ్రాహ్మాండ నాయకుని కళ్యాణం తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. 2లో..







### ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న

## సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా గురుకుల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి**

ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున స్థానిక తెలంగాణ అల్పసంఖ్యకుల బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ (మిగతా 2లో)





### ఘనంగా మౌలానా అబుల్

## కలాం ఆజాద్ జయంతోత్సవం

**సూర్య, నిజామాబాద్**

కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు (మిగతా 2లో)



### పనికిరాని వాహనాలను

## ఈనెల 20న వేలం పాట

- ఎస్పీ సింధు శర్మ



**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని వినియోగానికి పనికి రాకుండా పడి ఉన్న పోలీస్ మోటార్ వాహనాల మోటార్ సైకిల్ యొక్క టైలరు ట్యూబ్‌లో ఇంజన్ ఆయిల్ బ్యాటరీలు ఇతర సామాగ్రిని జిల్లా పోలీస్ ఎఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఈనెల 20వ తేదీన బుధవారం రోజున ఉదయం 11 గంటల బహిరంగ వేలానికి సంబంధించిన కమిటీ (మిగతా 2లో)

# కళ్యాణ వైభోగమే.....

**సూర్యభీమ్‌గల్**

శ్రీ లక్ష్మీ నృసింహుని కమనీయమైన కళ్యాణము ఇట్టి మహోత్సవ విధిలో ఒక ఘట్టము ఇట్టి రోజున మొట్ట మెదటిగా శ్రీ లక్ష్మీ నృసింహుని మూల విరాట్ కల్యాణ మహోత్సవము గర్భాలయం లో ఉదయం 9.30 గంటలకు ప్రధాన యాగ్నికుల చే జరిపారు. తదుపరి స్వర్ణాలంకార భూషితులైన శ్రీ లక్ష్మీ నృసింహుని ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యములు మొగుతుండగా గర్భాలయం నుండి కల్యాణ మండపమునకు పుష్ప మాలికాలతో అలంకరించబడిన పల్లకిలో భక్త జనం గోవింద నామ స్మరణతో తీసుకొని వచ్చారు.

**కల్యాణ క్రతువు**

కల్యాణ క్రతువు జరుపుటకు అనుహవం యుంజాన ప్రథమం అను శాకునాది మంత్రములను ఉచ్చరించుచు తీసుకుని వచ్చారు. కల్యాణ ఉత్సవం లో మొదటిదైన కలశ పూజ, విశ్వక్షేన పూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ నృసింహులకు రక్షా బంధనము గావించారు. మంత్ర సంస్కార మోనర్చిన యాగ్నోపవిత ధారణ గావించి ఆయన పాద చిహ్నం గల శర గోపమునకు ప్రతద్విష్ణు అనే మంత్రముచే పాద ప్రక్షాళన గావించి స్నానమోనరించారు. వారుభయుల గోత్ర ప్రవరలను ఉచ్చారణ జేశారు. పెరుగు, తేనె కలిపిన మధు పర్కమును స్వామి వారికి తాగించారు.

**కన్యాదాన సంకల్పము**

కన్యాదానం చేసిన పితరులు నరకమును వీడి పుణ్యలోకము చేరుకుందురు. కన్యాదాన వైభవం తిలకించిన సమస్త భక్తులకు పుణ్యలోక ప్రాప్తి దొరుకుతుందని అర్చకులు వివరించారు. కన్యాదానం లో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహుని దోసిలిపై శ్రీ లక్ష్మీ దేవి యొక్క దోసిలి నుంచి మను భావనచే అర్చక స్వాములు తమ తమ దోసిలిలో కన్యాం కనక సంపన్నాం అనే శ్లోకములు



పటించుచు సంతత ధార జలముచే స్వామి వారికి అమ్మవారిని కన్యాదానం జేశారు.

**తదేవ లగ్నం సుదినం తదేవా**

శ్రీ నృసింహుని, శ్రీ లక్ష్మీ దేవిని ఒకరికి ఎదురుగా స్వస్తిక చిహ్నములు గల కల్యాణ పీఠలపై కూర్చుండ బెట్టారు. ఇద్దరి మధ్య తెర ఉంచి మంగళ వాయిద్యాలు మొగుతుండగా తదేవ లగ్నం సుదినం తదేవ మొదలగు వివాహ మంగళాష్టకములు జపిస్తూ ఆయన పాదములైన శరగోపముపై ముత్యాలతో కూడిన తలంబ్రాలను సమర్పించారు. విశ్వ సృష్టి లయ కారకుడైన శ్రీ లక్ష్మీ నారాయణుని మీద తలంబ్రాలు వేసే అధికారం మానవ మాత్రులకు లేనందున ఆయన పాదాలపై తలంబ్రాలు సమర్పించడం జరుగుతుంది.

**ధ్రువంతే రాజా**

ధ్రువంతే రాజా అను మంత్రముచే శరగోపముపై జీలకర్ర బెల్లం కలిపిన ముద్దను ప్రధాన అర్చకులు సమర్పించారు. పట్టు వస్త్రాలు, పూల బాషింగాలు, బంగారు బాషింగాలు చేర్చి మంగళ వాయిద్యాలు మొగుతుండగా స్వామి కి సమర్పణ చేశారు.

**మాంగల్య తంతు నానేన**

సంకల్ప యుక్తంగా మాంగల్య పూజ గావించారు. సుహాసినిలు, సమస్త భక్తులు పవిత్ర మైన మాంగళ్యమును మొక్కుతుండగా శుభ ప్రదమైన మంగళ వాయిద్యాలు మొగుతుండగా మాంగల్య తంతునానేన అను శ్లోకం వేద పండితులు పటించుచుండగా శ్రీ లక్ష్మీ నృసింహుల వారు తన దేవేరీయైన అమ్మ వారి మేడలో మంగళ సూత్రము కట్టారు. వదూవరులు ఒకరి శిరస్సు పై ఒకరు దోసిలి తో అక్షతలు పోసుకున్నారు. దీనిని అక్షత రోపణము అంటారు. అర్చకులు శ్రీ స్వామి శరగోపము పై మంత్రములను నుచ్చరించుచు శ్రీ స్వామి తరపున అక్షతలు సమర్పించారు. తదుపరి బ్రహ్మముడి వేశారు. ఆశీర్వచనాది పనసలను చదివి కళ్యాణము తిలకించిన భక్తులకు ప్రసాద అక్షింతలు ఇచ్చి అర్చకులు ఆశీర్వదించారు. కల్యాణ వేడుకల అనంతరం రాత్రి కి వివాహ స్థాలీ పాక హెూమం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహుని కల్యాణ మహోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే సతీమణి వేముల నీరజ రెడ్డి, అజయ్ రెడ్డి సతీమణి వేముల అపర్ణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దంపతులు కన్నె ప్రేమలత, కన్నె సురేందర్, మాజీ ఎంపీపీ కొండ గోదావరి, మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు మల్లెల రాజశ్రీ, లక్ష్మణ్, కౌన్సిలర్లు సీహెచ్ గంగాధర్, బొదిరే నర్సయ్య,, సతీష్ గౌడ్, మల్లెల ప్రసాద్, మూత లింబాద్రి, నాయకులు నీలం రవి, శర్మ నాయక్, నల్లూరి శ్రీనివాస్, సాయిబాబా, జిందం రాజేష్ ( లడ్డు నేత ) తదితరులు పాల్గొన్నారు.

**సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు**

భీమ్‌గల్ సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహునికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి యేటా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు అందజేస్తారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. అధ్యక్షులు శెవ్వ అశోక్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్ నిర్వహించే సర్వేలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**



ఎన్యుమరేటర్ నిర్వహించే సర్వే ను సూపర్వైజర్ లు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, రోజువారీ నివేదికలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి మండలాల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుటుంబ సమగ్ర సర్వే వివరాలను రోజువారీ నివేదికలను ఆప్లోడ్ చేయాలని అన్నారు. సర్వే చేపట్టుటకు అవసరమైన సిబ్బందిని నియమించుకుని ప్రతిపాదనలు సమర్పించాలని, వెంటనే ఆమోదిస్తామని తెలిపారు. ఎన్యుమరేటర్లు సేకరించే సమాచారాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సర్వే సేకరణ వేగవంతం చేయాలని, శుక్రవారం నాటికి పూర్తి చేయాలని సూచించారు. ప్రతీ రోజూ సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, నివేదికలు అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, సి.పి.ఒ. రాజారాం, వివిధ శాఖల అధికారులు, మండలాల నుండి అసిస్టెంట్ కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 70విజ్ఞాపన పత్రాలు

**సూర్య, నిజామాబాద్ :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ విజ్ఞాపన పత్రాలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచిం చారు. జిల్లా కార్యాలయాలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకి త్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ పీ.శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండి ంగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వ రమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమం లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన పోచారం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం క్యాంప్ దుర్గమ్మ కాలనిలో నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను మరియు డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనిలోని పలు సమస్యలను పోచారం దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం సమాజంలో అందరికీ సమాన అవకాశాలు దక్కాలనే సదుద్దేశంతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన ఇంటింటి సర్వే కార్యక్రమంలో బోర్లం గ్రామంలో పాల్గొన్నారని, కులగణన సామాజిక వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న అంతం ాయాలను తొలగించే ప్రక్రియ అని ఇది ఒక గొప్ప నిర్ణయమని, ఈ నిర్ణయం దేశానికే దిక్సూచి కాబోతున్నది అని పోచారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలె క్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారు నుండి పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. భూ సంబంధ మైన అర్జీలు, ఋణాలు మంజూరు, వ్యక్తిగత సమస్యల పై అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులకు అందజేశారు. ఆయా అర్జీల ను పరిశీలించి అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ రోజు (69) అర్జీలను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

కళాశాలను సందర్శించారు. తొలుత విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల డైట్ చార్జీలు పంచడం జరిగిందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చదువుకోవాలని అన్నారు. ఐ.ఐ.టీ., ట్రిపుల్ ఐ.టీ. లో సీటు సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా చదువుతో పాటు, క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం ను పురస్కరించుకొని నేడు జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కష్టపడి చదివి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. అంతకుముందు స్కావుట్ విద్యార్థులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్.ఎల్.సి. ఆర్. కిరణ్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలాం, ప్రిన్సిపాల్ ప్రణిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవం

(మొదటి పేజి తరువాయి)

అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. 11ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా కవిగా తత్వవేత్తగా విద్యావేత్తగా రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తో ందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధి కారి నాగూరావు, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పనికిరాని వాహనాలను ఈనెల 20న వేలం పాట

(మొదటి పేజి తరువాయి)

ఆధ్వర్యంలో వేలం వేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని వేలంపాట ద్వారా స్క్రాప్ గా స్వాధీనం చేసుకున్న వారు వేలంపాట డబ్బులు చెల్లించి తీసుకోవాలని తెలిపారు బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు వారికి సంబంధించిన ఆధార్ కార్డు ఏదైనా గుర్తింపు కార్డులు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదం ఆమోదం పొందిన మరియు ఇతర వివరాల గల పత్రాలు వారి వెంట తీసుకొని రాగలరని ఆమె కోరారు. ఇతర వివరాల కొరకు ఆర్ఎస్ఐపి బాలరాజు 8712686114నంబరకు సంప్రదించాలని సూచించారు.

## దొంగతనం కేసులో వ్యక్తి రిమాండ్

**సూర్య మాచారెడ్డి**



మాచారెడ్డి మండలంలోని గన్ పూర్ గ్రామంలో ఈనెల నాలుగవ తేదీన అంబేద్కర్ సంఘం యొక్క డోర్ పగులగొట్టి అందులో ఉన్న సుమారు 30 వేల విలువగల ఆమ్లి ఫైర్ ని దొంగిలించుకుపోయారని అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సోమవారం ఈ కేసులో ఆమ్లిఫైర్ దొంగలించిన ఘన్పూర్ గ్రామానికి చెందిన సిరికొండ అజయ్ అనే వ్యక్తిని వెహికల్ చెకింగ్ లో పట్టుకుని దొంగలించిన ఆంప్లిఫైర్ను అతని వద్ద నుండి రికవరీ చేసి రిమాండ్ కు తరలించినట్లు మాచరెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు.

## సిద్ధిరామేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో కార్తీక మాస సోమవారం సందర్భంగా మండలం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, రాజు పంతులు ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పద్మ శ్రీధర్ చెప్పారు.

# సెంట్రల్ లైబ్రరీ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం

## - ప్రభుత్వం 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ప్రకటించాలి

**సూర్య, నిజామాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ప్రకారం వెంటనే 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయాలని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఖలీల్ వాడిలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద విద్యార్థులకు శ్రీ ధన్ పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజన పతకాన్ని సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. దాదాపు రెండువందల మందికి ఉచిత మధ్యాహ్న భోజనం సౌకర్యం ఎమ్మెల్యే కల్పించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అని పేర్కొన్నారు. నిరుద్యోగులు అంత ఏకమై కొట్లాడితే తెలంగాణ వస్తే కొలువులు మనకు వస్తాయని పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపెట్టి, నిరుద్యోగులను ఉరితాళ్లకు వేలాడాల్సిన పరిస్థితి తీసుకొచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రకటించిన యువ డిక్లరేషన్ హామీలన్నీ అమలు చేయాలన్నారు. ఏడాదిలోపు 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారని, ఏడాది పూర్తి కావొస్తుందని వెంటనే రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న అన్ని ఖాళీలను పూర్తి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా నిరుద్యోగ భృతి 4వేల హామీని అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. లేని పక్షంలో నిరుద్యోగుల తరుపున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా సేవలాందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారతదేశం యొక్క భవిష్యత్తు యువత చేతిలో ఉందని, గొప్ప ప్రయోజకులై తల్లితండ్రులకు, ఇందూర్ జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. ఎల్లప్పుడూ తమ ట్రస్ట్, బిజెపి పార్టీ అండగా ఉంటుందని, యువతలో నిరుద్యోగత తగ్గించడం కోసం తన వంతుగా 6నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తానని సూర్యనారాయణ గుప్త వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ అంతరెడ్డి రాజారెడ్డి, బీజేపీ నాయకులు శివునూరి భాస్కర్, పవన్, కృష్ణ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**



ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం మినీ సమావేశ మందిరంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్, తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలనీ, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం నకు త్వరగా చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. టార్పాలిన్, గోనె సంచులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు విషయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నకు వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని జిల్లా మార్కెటింగ్ అధికారిణి పి.రమ్య తెలిపారు. అలాగే సోయా పంట కొనుగోళ్లు కూడా ప్రారంభించడం జరిగిందని మార్క్ ఫెడ్ ఇన్చార్జి జిల్లా మేనేజర్ మహేష్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, డి. పి. ఎం. రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిని పరిగణలోకి తీసుకోవాలి

## సమగ్ర సర్వే పక్కగా ఉండాలి... కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**



ఇంటింటి సమగ్ర సర్వే పక్కాగా, ఏ ఒక్క ఇల్లు కూడా తప్పకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం పట్టణంలోని వార్డ్ నెంబర్ 44 ముస్రంభాగ్ ( స్టేషన్ రోడ్డు) లోని సమగ్ర సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లను ప్రభుత్వం జారీచేసిన ప్రశ్నావళి మేరకు మొత్తం సమాచారాన్ని ఆయా కుటుంబాల్లోని ప్రతీ వ్యక్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ఎన్యుమరేటర్ లు పక్కగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులులేకుండా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రతీ ఎన్యూమరేటర్ రోజుకు 15 నుండి 20 ఇళ్లల్లో సమాచారాన్ని సేకరించి విధంగా వేగవంతంగా నిర్వహించాలని తెలిపారు. సూపర్వైజర్ లు ఎన్యుమరేటర్ లకు తగు సలహాలు, సూచనలు, సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్ వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఉంటేనే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుంది

**సూర్య రెంజల్**



నేటి సమాజంలో విద్య ఉంటేనే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల , కళాశాలలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని వేడుకలను మైనార్టీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ అర్షియా నజీమా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేటి సమాజంలో విద్య ఉంటేనే వారి యొక్క భవిష్యత్తును బంగారు మయంగా మలుచుకోవచ్చన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, విద్యావేత్తగా రాణించాలంటే కేవలం విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. అబ్దుల్ కలాంవిద్యకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చారని, దేశంలో విద్య ఉంటేనే ప్రపంచ దేశాలతో పోటీపడే తత్వం ఉంటుందని ఉద్దేశంతో విద్యకు ఎంతో ప్రాముఖ్యతను కల్పించారన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసిస్తే వారు కన్న కలలను, తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు వ్యాసరచన పోటీలు ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఎల్ సి సయెద షఫీయా, సి ఎల్ సి నూర్ నిస్సా, డిప్యూటీ వార్డెన్ అయేషా జమీల్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సోమవారం ఆయన నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను సందర్శించారు. నీటి ఎద్దడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించి తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డిలో ఘనంగా

## యూనియన్ బ్యాంక్106 వ్యవస్థాపక దినోత్సవం

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఘనంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను యూనియన్ బ్యాంక్ మేనేజర్ పవన్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేడుకలను కస్టమర్ లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న సేవలను సిబ్బంది తమ కస్టమర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా హాజరై సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ పవన్ మాట్లాడుతూ..యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను 11 నవంబర్ 1919న ముంబైకు చెందిన సేథ్ సీతారాం పొద్దార్ స్థాపించారు. బ్యాంకు కార్పొరేట్ కార్యాలయాన్ని మహాత్మా గాంధీ ప్రారంభించారు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు, బ్యాంకుకు నాలుగు శాఖలు ఉన్నాయి – మూడు ముంబైలో, సౌరాష్ట్రలో ఒకటి వాణిజ్య కేంద్రాలలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పవన్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్, దర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, నాగం శ్రీనివాస్, నాగేష్,సురేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధిరామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి- శ్యామల దంపతులు దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి దంపతులను సన్మానించి స్వామివారి ప్రతిమను అందజశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి పద్మశ్రీధర్ ఉన్నారు

# స్వామివారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య ,భీమ్‌గల్**



ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం లింబాద్రి గుట్ట లో కొలువైన శ్రీ లక్ష్మీ నృసింహుని సోమవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. కొండపై జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గర్భలయంలో స్వామిని దర్శించుకున్నారు. అనంతరం క్షేత్రాన్ని పరిశీలించారు. క్షేత్రం అభివృద్ధి కొరకు తనవంతు సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక, అర్బన్ నాయకులు ఉన్నారు. క్షేత్రానికి వచ్చిన ఎమ్మెల్యే కు ఆలయ పండితులు క్షేత్రం విశిష్టను వివరించారు.

# జాతీయ విద్యా దినోత్సవంలో పాల్గొన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య కామారెడ్డి**



జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా భారతదేశం మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పేరున అవార్డులు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఆయనతోపాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తో పాటు పలువురు ప్రముఖులుఅధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్థానిక రవీంద్ర భారతి ఆడిటోరియం లోఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందాన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాకుండా136వ జన్మదినం రోజున మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పేరిట అవార్డులనుప్రధానం చేశారు.

### సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల

## వికలాంగుల వివరాలు సేకరించాలని కోరుతూ సబ్ కలెక్టర్‌కి వినతి

సూర్య, బోధన్



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏశాల గంగాధర్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే లో 21 రకాల వికలాంగుల వివరాలు సేకరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా బోధన్ సబ్ కలెక్టర్ కి నిజామాబాద్ జిల్లా కమిటీ తరపున వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అనంతరం ధర్నా చేసి ప్రెస్ కు మాట్లాడటం జరిగింది. కుటుంబ యజమాని మరియు కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పాటు నెంబర్ కాలంలో మీరు దివ్యాంగులని అడిగినారు. 2016 వికలాంగుల కుల పరిరక్షణ చట్టం 21 రకాల వైఖ్యాలను గుర్తించింది. సర్వే పత్రంలోని కాలం 13 లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనల పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్కు ఇచ్చారు బుక్కులో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టంగా చేపట్టిన సర్వేలో 21 రకాల వైఖల్యాలను వెంటనే కోడులు కేటాయించి సర్వే కొనసాగించాలని కోరుతు న్నాము దీనితో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలి ఇతర పథకాలు అన్ని అమలు చేయాలి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి తదితర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో వికలాంగుల కుల జాతీయ వేదిక ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షులు గైని రాములు, జిల్లా కోశాధికారి రామ్ పటేల్, జిల్లా ఉపాధ్య క్షులు షేక్ నజీర్, జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి, అడప బోర్ర సాయిలు, బద్దం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే విధంగా కులగనన

**- కౌన్సిలర్ కోయల్కర్ కన్నయ్య**

సూర్య, కామారెడ్డి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ కుల సర్వే అందరం సహకరించాలని46వార్డ్ కోయిల్ కర్ కన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ తన వార్డులో చేపట్టిన కులగనన చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈరోజు నుండి దాదాపు 15 రోజుల వరకు 100 నుండి 150 ఇండ్లు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేటర్లు సర్వే చేయడం జరుగుతుందని వార్డులో గల ప్రతి ఒక్కరూ వారికి సహకరించాలని ఆయన కోరారు. వార్డులో ఆరుగురు ఎన్యూమరే టర్లు ప్రతి ఇంటికి తిరుగుతూ నమోదు చేస్తుంటారు. వారికి ప్రజలు సహకరించాలని కోరారు. తమ యొక్క ఆధార్ కార్డు రేషన్ కార్డు పాస్ బుక్కు అందించాలని ఇలా అయితేనే పేదవారిని గుర్తించి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఆయన తెలిపారుఎన్యూమరేటర్ల తొ కలిసి తిరిగారు.

## నేడు పోల్కంపేటకు ఎమ్మెల్యే రాక

సూర్య, లింగంపేట్



నేడు పోల్కంపేట్ గ్రామానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ సందర్శించి పలు ప్రారంభోత్సవాలు చేస్తారని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు.పోల్కంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్, నూతనంగా నిర్మించిన పోల్కంపేట్, సజ్జన్పల్లికి వెళ్లే పెద్ద వాగు బ్రిడ్జి ప్రారంభించి అనంతరం లింగంపేట్ మండల కేంద్రంలో గల మైనార్టీ స్కూల్ సందర్శిస్తారన్నారు.కాంగ్రెస్ పార్టీ శ్రేనులు,నాయకులు,కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి

సూర్య, ఎడపల్లి



ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారం గ్రామంలో ఓ వృద్ధుడిని రైలు ఢీకొని మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు స్టేషన్ మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం ఎమ్మెస్సీ ఫారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసిం (71) సోమవారం ఉదయం కాలకృత్యాలకని, ఇంటి నుండి బయలుదేరి రైల్వే ట్రాక్ పక్కన దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఓ రైల్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు.నిజామాబాద్ రైల్వే పోలీస్ ఎస్ఐ సాయి రెడ్డి కేసు నమోదు చేసినట్టుగా తెలిపారు. మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన మైనారిటీ నాయకులు

సూర్య, బాన్సువాడ



బాన్సువాడ మండలం బోర్లం క్యాంపులో దుర్గమ్మ కాలనీలో పలు అభివృద్ధి పనులలో బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయమద్ హుస్సేన్, సయ్యద్ హాశం, హాజీ రజాక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జెగ్గ చెరువు వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సూర్య, నాగిరెడ్డి పేట్

జెగ్గ చెరువు ఒడ్డున గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం సోమవారం లభ్యమైన సంఘటన నాగిరెడ్డిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామ జెగ్గ చెరువు ఒడ్డున ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. అది గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి ఎస్సై మల్లారెడ్డి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతునికి సుమారు 45 సంవత్సరాల వయసు ఉంటుందన్నారు.మృత దేహాన్ని ఎవరైనా గుర్తిస్తే వివరాల కోసం నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

### పేద ప్రజలకు ఇంటి నెంబర్‌తో సహా కరెంటు మీటర్లు

## ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్‌కు వినతి

సూర్య, కామారెడ్డి



రెండు సంవత్సరాలుగా నివాసముంటున్న పేద ప్రజలకు ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు మీటర్లు మంజూరు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌కి వినతి పత్రం సమర్పించినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.కామారెడ్డి జిల్లాలోని బెంగుళూరు మండలం జంగంపల్లి గ్రామం మల్లు స్వరాజ్యం కాలనీలో గత రెండు సంవత్సరాలుగా పేద ప్రజలు నివాసం ఉంటున్నారని కరెంటు లేక అంధకారంలో జీవిస్తున్నారని పాములు తేల తో సహవాసం చేస్తూ తమ జీవనం కొనసాగిస్తున్నారని వీరికి ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు మీటర్లు మంజూరు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం 2008లో పట్టాలు ఇస్తే ఇళ్ల స్థలాలు కేటాయించి లేఅవుట్ చేయడం జరిగిందన్నారు. స్తోమత ఉన్న వారు ఇండ్లు నిర్మించుకున్నారని మిగతా ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. అన్నారు ప్రభుత్వం వారికి వెంటనే సౌకర్యాలు కల్పించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు నాయకులు పేరం నర్సవ్వ నర్సింలు, శ్యామల, రమణ, కళావతి,అర్జున్,బాబ్జాన్, బాలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి

సూర్య, భిక్కనూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి పార్టీ నాయకులు ప్రజలకు వివరించి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. సోమవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఉన్న మార్కండేయ మందిరంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం, బూత్ స్థాయిలోని నాయకులు తప్పనిసరిగా 100 మందిచే ప్రాథమిక సభ్యత్వం చేయించాలని, మహిళా నాయకులు అయితే 50 మందిచే ప్రాథమిక సభ్యత్వం చేయించాలని,వారు మాత్రమే క్రియాశిల సభ్యులుగా అర్హత సాధిస్తారన్నారు. మండలంలో కనీసం 100 మంది క్రియాశీల సభ్యత్వం కోసం అర్హత సాధిస్తేనే బూత్, మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, పార్టీ నాయకులు తిరుమలేష్, రవీందర్ రెడ్డి, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## ఎన్యుమరేటర్లు సమగ్ర సర్వేను వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ అంకిత్**

సూర్య, రెంజల్



ఎన్యుమరేటర్లు కు కేటాయించినటువంటి ఇండ్ల కుటుంబాల సమగ్ర సర్వేను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసే విధంగా మండల అధికారులు, సూపర్వైజర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామంలో కొనసాగుతున్నటువంటి కుటుంబ సమగ్ర సర్వే పనితీరును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మూడు రోజుల్లో చేపట్టిన సర్వే వివరాలను మరియు వారం రోజుల్లో చేపట్టే సర్వే వివరాలను పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు చేస్తున్నటువంటి సర్వే పారలలోని అన్ని కాలములు నింపిన వాటిని సూపర్వైజర్లు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పారలన్ అన్నిటిని రోజువారిగా మండల అభివృద్ధి అధికారికి అందజేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో చేసే సర్వే యొక్క ప్రక్రియను ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత్, తహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సూపర్వైజర్ ముని నాయక్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### మైనార్టీ పాఠశాలలో

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

సూర్య, లింగంపేట్



లింగంపేట్ మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో సోమవారం జాతీయ ఎడ్యుకేషన్ డే ని ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రజత వెంకటరామిరెడ్డి,పాల్గొని మొలాన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మోలనా ఆజాద్ పుట్టిన రోజు పురస్కరించుకొని విద్య దినోత్సవ జర్పుకుంటారని అన్నారు.భారతశ విద్యారంగానికి అందించిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫియొద్దిన్,కాంగ్రెస్ నాయకులు మొహిద్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్,షానూర్,మాజీ ఎంపీటీసీ ఏదుల్, అర్షద్,పాఠశాలల ప్రిన్సిపాల్ వెంకట్రాములు, ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.